క్లుప్తంగా

భావితరాలను రక్షించేవి చెట్లే



డిగ్రీ కళాశాలలో మొక్క నాటుతున్న కమిషనర్ శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్

హుజూర్‌నగర్: నేటితరం వారినే కాకుండా భావితరాలను కూడా రక్షించేవి చెట్లే అని మున్సిపల్ కమిషనర్ శ్రీనవాసరెడ్డి, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ భీమార్జునరెడ్డి అన్నారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలోని డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. మానవ మనుగడలో, ప్రగతిలో చెట్లు ఎంతో ప్రాధాన్యత వహిస్తాయన్నారు. ఎన్‌సీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్, ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ప్రోగ్రాం అధికారులు శ్రీనివాసరావు, డాక్టర్ నగేష్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత



మొక్కలు పంపిణీ చేస్తున్న మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్

హుజూర్‌నగర్‌రూరల్: పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. శనివారం హుజూర్‌నగర్ మండల పరిధిలోని బూరుగడ్డలో కార్యదర్శి గిరిజాకుమారితో కలిసి ప్రతి ఇంటికి ఆరు మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ శీలం ఆదేమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ నాగలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు యరగాని భిక్షం, గడ్డం నాగయ్య, యరగాని నర్సింహారావు, గురవయ్య, సైదులు, నాగరాజు, మట్టపల్లి, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు నాటాలి

నేరేడుచర్ల: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ చల్లా శ్రీలతారెడ్డి అన్నారు. డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా శనివారం నేరేడుచర్లలోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు సంకలమద్ది సూర్యనారాయణరెడ్డి, పార్థనబోయిన విజయ్‌కుమార్, అంబటి లెనిన్, కొణతం నాగిరెడ్డి, విజయ్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి, బైరెడ్డి బక్కిరెడ్డి, నరేందర్‌రెడ్డి, సైదులు, నాగయ్య, నారాయణరెడ్డి, సతీష్, వినోద్‌చారి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం



మురుగునీటిలో దోమల నివారణ మందు చల్లుతున్న వైద్యసిబ్బంది

మునగాల: పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని తాడువాయి పల్లె దవాఖాన వైద్యాధికారి డాక్టర్ వైష్ణవి అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా శనివారం మునగాల మండలం రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తాడువాయిలో వైద్యసిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటి ఆవరణలో మురుగు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమ లార్వా నివారణకు వైద్యసిబ్బంది టెమిఫాస్ ద్రావణాన్ని చల్లారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం సంగెపు సుచరిత, ఆశా కార్యకర్తలు మయూరి, కలమ్మ, షాఫీర్ని బేగం, హుస్సేనమ్మ పాల్గొన్నారు.

అటవీ ప్రాంతానికి కోతులు తరలింపు

మఠంపల్లి: మండలంలోని రఘునాథపాలెంలో కోతులను అటవీ ప్రాంతానికి తరలించారు. కొంతకాలంగా కోతులు గ్రామంలో సంచరిస్తూ జనాలపై దాడులకు పాల్పడుతున్నాయి. ఇళ్లలోకి ప్రవేశించి ఆహార పదార్థాలు ఎత్తుకెళ్తున్నాయి. ఇటీవల కోతులు ఓ వ్యక్తిపై దాడిచేసి గాయపరిస్తే అతను ప్రస్తుతం ఖమ్మం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీంతో గ్రామస్తులంతా ఏకమై గ్రామ పంచాయతీ సిబ్బంది సహకారంతో ప్రతి ఇంటికీ విరాళం సేకరించారు. కోతులను పట్టే వారిని పిలిపించి, సుమారు 200కోతులను బోనులో బంధించి అటవీ ప్రాంతానికి తరలించారు.



కోతులను తరలిస్తున్న పంచాయతీ సిబ్బంది

ప్రధాన రహదారిపై ప్రమాదకర గుంతలు

మఠంపల్లి: మండలంలోని చౌటపల్లి వద్ద మట్టపల్లి– హుజూర్‌నగర్ ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలు ప్రమాదకరంగా మారాయి. వాహనాల రాకపోకలతో ఈ రోడ్డు నిత్యం రద్దీగా ఉంటుంది. వర్షం కురిసినప్పుడు రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో నీరు చేరడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.





చౌటపల్లి వద్ద ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలు

దేవాలయ భూమి కౌలు వేలం వాయిదా

చిలుకూరు: మండల పరిధిలోని బేతవోలు గ్రామంలో శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయ భూమి కౌలు వేలం పాటను శనివారం దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారులు నిర్వహించారు. ముందుగా డిపాజిట్ చెల్లించిన రైతులు కౌలు వేలానికి రాకపోవడంతో వేలం వాయిదా వేసినట్లుగా ఆలయ ఈఓ మృత్యుంజయ శాస్త్రి తెలిపారు. మళ్లీ కౌలు వేలం నిర్వహించే తేదీని ఖరారు చేయనున్నట్లు పేర్కొన్నారు.

విచ్చలవిడిగా గంజాయి రవాణా

- కోదాడ శివారు ప్రాంతాలను అడ్డాగా చేసుకుంటున్న యువకులు
- టీములుగా ఏర్పడి ఇతర ప్రాంతాలకు సరఫరా
- ఆరు నెలల్లో 19 మంది యువకులను పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు



గంజాయి రవాణా చేస్తూ కోదాడ ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడిన యువకులు (ఫైల్)

కోదాడ రూరల్: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దులో ఉన్న కోదాడలో గంజాయి విక్రయాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. యువకులు టీములుగా ఏర్పడి గంజాయి విక్రయాలు సాగిస్తున్నారు. వీరిలో 15 ఏళ్ల నుంచి 25 ఏళ్ల వారే అధికం. ఏపీలోని పలు ప్రాంతాలతో పాటు భద్రాచలం ఏరియాలో గంజాయిని తీసుకొచ్చి కోదాడ పట్టణ శివారులోని రహస్య ప్రాంతాల్లో పెట్టి కొంతమేర తాగుతూ మరికొంత ఖర్చులకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఎక్సైజ్ పోలీసులు మూడు టీముల్లోని 19 మంది యువకులను పట్టుకొని కేసులు నమోదు చేశారు.

ప్రత్యేక నిఘా పెట్టిన ఎక్సైజ్ పోలీసులు

కోదాడలో గంజాయి తాగుతూ, రవాణా చేస్తున్న వారిపై ఎక్సైజ్ పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఆరుగురితో కూడిన ఓ టీంను పట్టుకుని వారిని లోతుగా విచారించారు. వారు ఇచ్చిన సమాచారం మేరకు నిఘా ఏర్పాటు చేసి మార్చిలో గంజాయి సేవిస్తున్న ముగ్గురు యువకులను పట్టుకున్నారు. అదేవిధంగా జూన్ 16న 11 మంది యువకులను, అదే నెల 28న మరో ఇద్దరిని పట్టుకున్నారు. ఇంకా కోదాడ పట్టణంలో 10 టీముల వరకు ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. అయితే గత రెండేళ్లలో ఇప్పటివరకు యాభై మంది యువకులు పట్టుబడ్డారు. పోలీసులు వారిపై కేసునమోదు చేసి కౌన్సిలింగ్ ఇచ్చి పంపిస్తున్నారే తప్ప.. గంజాయిని పూర్తిగా నిర్మూలించేందుకు చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

పలు ప్రాంతాలను అడ్డాలుగా చేసుకుని..

యువకులు కోదాడ పట్టణంలో పలు ప్రాంతాలను అడ్డాలుగా చేసుకుని రాత్రి సమయంలో గంజాయి తాగుతున్నారు. పట్టణంలోని అనంతగిరి రోడ్డులోని చెరువుకట్టపై, కొమరబండ శివారులోని బొబ్బలమ్మగుట్ట, కట్టకమ్ముగూడెం రోడ్డులోని బైపాస్ గ్రౌండ్ శివారు, కొమరబండ బైపాస్ నుంచి శ్రీరంగాపురం వరకు ఉన్న బైపాస్‌రోడ్డు వెంట రాత్రి సమయంలో గంజాయిని తాగుతున్నట్లు తెలిసింది.

చెక్‌పోస్టుల్లో నిఘా లేకపోవడంతో..

రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలైన కోదాడ మండలం రామాపురం క్రాస్‌రోడ్ చెక్‌పోస్ట్, అన్నారం, పులిచింతల ప్రాంతాల వద్ద ఉన్న చెక్‌పోస్టుల్లో పటిష్టమైన నిఘా లేకపోవడంతోనే గంజాయి ఒడిశా, ఏపీ నుంచి తెలంగాణలోకి ప్రవేశిస్తుంది. సరిహద్దుల్లో ఉన్న చెక్‌పోస్టుల్లో తెలంగాణలోకి ప్రవేశించే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తే గంజాయి రవాణాకు అడ్డుకట్ట పడే అవకాశం ఉంది.

పిల్లల కదలికలపై దృష్టి పెట్టాలి

కోదాడ పట్టణంలో తనిఖీలు ముమ్మరం చేశాం. ఇప్పటికే గంజాయి తాగుతూ, రవాణా చేస్తున్న పలువురిని గుర్తించి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించాం. ఇంకా ఇద్దరు, ముగ్గురు గంజాయి రవాణా చేస్తున్నట్లు సమాచారం వచ్చింది. వారి కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టాం. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల కదలికలపై దృష్టి పెట్టాలి.

– మాదుగుల శంకర్, ఎక్సైజ్ సీఐ, కోదాడ

అరుణాచలం గిరి ప్రదక్షిణకు ప్రత్యేక బస్సులు

కోదాడ రూరల్: గురుపౌర్ణమి సందర్భంగా ఈ నెల 21న తమిళనాడులోని అరుణాచలంలో గిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తుల కోసం కోదాడ బస్సు డిపో నుంచి ప్రత్యేక బస్సు సర్వీస్ ఏర్పాటు చేస్తున్నట్లు డిపో మేనేజర్ శ్రీహర్ష తెలిపారు. ఈమేరకు శనివారం బస్టాండ్‌లో బస్సు వివరాలను తెలిపే పోస్టర్, కరపత్రాలను ఆర్టీసీ ఉద్యోగులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. బస్సులు ఈ నెల 19న డిపో నుంచి బయలుదేరి కాణిపాకం, గోల్డెన్ టెంపుల్, అరుణాచలం గిరి ప్రదక్షిణ చేసుకొని తిరిగి 22న కోదాడకు చేరుకుటుందని చెప్పారు. ఇందుకు పెద్దలకు రూ.4వేలు, పిల్లలకు రూ.2,200 చార్జీలు నిర్ణయించినట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 95739 53143, 73828 33303, 77804 33533 నంబర్లను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న డిపో మేనేజర్, సిబ్బంది

ఘనంగా సహకార దినోత్సవం



నేరేడుచర్ల మండలంలోని పెంచికల్‌దిన్నెలో సహకార సంఘం జెండా ఆవిష్కరిస్తున్న చైర్మన్



చిలుకూరు: బేతవోలులో సహకార సంఘం జెండా ఆవిష్కరిస్తున్న చైర్మన్, డైరెక్టర్లు

నేరేడుచర్ల: మండలంలోని పెంచికల్‌దిన్నె సహకార సంఘం కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ సహకార దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార సంఘం జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం వైస్ చైర్మన్ శ్రీను, ముఖ్య కార్యదర్శి గుండు వెంకన్న పాల్గొన్నారు.

చిలుకూరు: మండలంలోని చిలుకూరు, బేతవోలు, నారాయణపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో శనివారం అంతర్జాతీయ సహకార దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల చైర్మన్లు కొండా సైదులు, అలసకాని జనార్దన్, బజ్జూరి రవీందర్‌రెడ్డి సహకార జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సహకార సంఘాల ద్వారా రైతులకు అనేక రకాలుగా సబ్సిడీపై లోన్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సీఈఓలు సాకి వెంకటేశ్వర్లు, చిలువేరు లక్ష్మీనారాయణ, పాషా, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

గరిడేపల్లి: మండల పరిధిలోని రాయినిగూడెం, గడ్డిపల్లి సహకార సంఘాల్లో శనివారం అంతర్జాతీయ సహకార దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్‌లు జుట్టుకొండ సత్యనారాయణ, గంటా సుధాకర్‌రెడ్డి జెండాలు ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో డైరెక్టర్లు బాణోతు సైదులు, మంగళగిరి కృష్ణ, వెంకటేశ్వర్లు, నర్సమ్మ, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

వాసవి, వనితాక్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

గరిడేపల్లి: మండల కేంద్రంలోని వాసవి, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో కోదాడకు చెందిన రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో శనివారం స్థానిక యూనియన్ రక్త పరీక్షా కేంద్రం ఆవరణలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన 18మంది యువకులు రక్తదానం చేశారు. వారికి వాసవిక్లబ్, వనితాక్లబ్ వారు పండ్లు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందజేశారు. అనంతరం స్థానిక ప్రాథమిక పాఠశాలలో 60మంది విద్యార్థులకు గ్లాసులు పంపిణీ చేశారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పోలీస్‌స్టేషన్‌కు రూ.7వేలు విలువ చేసే గేటును బహూకరించారు. కార్యక్రమంలో వాసవిక్లబ్ మండల అధ్యక్షులు గెల్లి సతీష్, వాసవి క్లబ్ గవర్నర్ రాచర్ల కమలాకర్, వైస్ గవర్నర్ సెక్రటరీ వేణుమాధవ్, కొత్త లక్ష్మణ్, వీరవెల్లి శ్రీలత, రెడ్‌క్రాస్ వైస్ ప్రెసిడెంట్ ఐపీసీ పబ్బా గీత, కొమరవెల్లిరంగారావు, విజయభాస్కర్, శ్రీనివాసరావు, ప్రజాద్, సతీష్, రంగారావు, రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



రక్తదానం చేసిన యువకులకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందజేస్తున్న వాసవి, వనితా క్లబ్ సభ్యులు

మాదక ద్రవ్యాల దుష్ఫలితాలపై అవగాహన

నడిగూడెం: మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ఫలితాలపై శనివారం నడిగూడెం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎవరైనా గంజాయి విక్రయించినా, సేవించినా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. గంజాయి పట్ల యువత ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

ఖమ్మం క్రాస్‌రోడ్ సెంటర్‌కు భగత్‌సింగ్ పేరు కొనసాగించాలి



ఖమ్మం క్రాస్‌రోడ్‌లోని భగత్ సింగ్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

కోదాడరూరల్: కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్ సెంటర్‌కు భగత్‌సింగ్ పేరునే కొనసాగించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్ లోగల భగతసింగ్ విగ్రహం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నలభై సంవత్సరాల కిందటే సీపీఎం కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం క్రాస్‌రోడ్‌లో భగత్ సింగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేశామని, నాటి నుంచి ఆ సెంటర్‌ను భగత్‌సింగ్ సెంటర్‌గానే పిలుస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి ముత్యాలు, దాసరి శ్రీనివాస్, భీమయ్య, మరియన్న, నక్క గోపి, గంటా నాగరాజు, షేక్ జానీ, ఖాజా, శరబంధరెడ్డి, తిరపయ్య, ఉపేందర్, సైదులు, వెంకన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టే వరకూ ఉద్యమం

హుజూర్‌నగర్: పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టే వరకూ ఉద్యమం కొనసాగిస్తామని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. అనేక దశాబ్దాలుగా బిల్లు కోసం బీసీలు ఉద్యమిస్తుంటే కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ తరహాలో బీసీ అట్రాసిటీ చట్టం కూడా తేవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జనగణనలో బీసీ జనగణన కూడా చేపట్టాలని, పంచాయతీరాజ్ వ్యవస్థలో రిజర్వేషన్లను 52 శాతతానికి పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రావుల సత్యం, జడ వెంకన్న, అమరారపు పున్నయ్య, కొట్టు లక్ష్మీనారాయణ బాబు, జక్కుల రమణ పాల్గొన్నారు.

పనులు నాణ్యతతో చేపట్టేలా చర్యలు తీసుకోవాలి



ఆర్‌డీఓ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

హుజూర్‌నగర్: ఎస్‌ఎస్‌పీ కాలువ 13వ బ్లాక్ నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రజా కళాకారుడు బాదె నరసయ్య, ఓయూ జేఏసీ నాయకుడు సోమగాని నరేందర్ గౌడ్ కోరారు. ఈమేరకు శనివారం హుజూర్‌నగర్‌లో ఆర్‌డీఓ శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇసుకకు బదులు ఎర్ర ఇసుక, క్రషర్ మిల్లు నుంచి తెచ్చిన డస్ట్ వాడుతున్నారని, సిమెంట్ 20 శాతం మాత్రమే వినియోగిస్తున్నారని ఆరోపించారు. పనులు పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సోమయ్య, రాములు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బాబూజగ్జీవన్‌రామ్‌కు నివాళి



బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

నడిగూడెం: మండల కేంద్రంలో శనివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దివంగత మాజీ ఉపప్రధాని బాబూజగ్జీవన్‌రామ్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్ జాతీయ కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు, ఎంఎస్‌పీ మండల అధ్యక్షుడు మిట్టగణుపుల మోష, సింగిల్ విండో మాజీ చైర్మన్ పుట్టా రమేష్, ఎంఎస్‌ఎఫ్ జిల్లా నాయకుడు పందిటి నవీన్ కుమార్, నాయకులు బాణాల నాగరాజు, వేపూరి సుదీర్, రాములు, నమృత్, సైదులు, గుండు విజయరామారావు పాల్గొన్నారు.

అన్నదానం

కోదాడరూరల్: పట్టణ పరిధిలోని అశోక్‌నగర్ లోగల మానసిక దివ్యాంగుల కేంద్రంలో పట్టణానికి చెందిన రాంపల్లి హరీష్– రాధ కుమార్తె తన్విక జన్మదినం సందర్భంగా శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాంపల్లి రాజేష్, నిర్వాహకులు పాల్గొన్నారు.

డిప్లామా విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు



మాట్లాడుతున్న జగన్‌మోహన్‌రెడ్డి

గరిడేపల్లి: డిప్లొమా కోర్సు చదువుతున్న విద్యార్థులకు గడ్డిపల్లి కేవీకేలో శనివారం మోటివేషన్ క్లాసులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మోటివేషనల్ స్పీకర్ జగన్‌మోహన్‌రెడ్డి, కేవీకే ప్రోగ్రాం ఇన్‌చార్జ్ కో ఆర్డినేటర్ నరేష్, ఎస్‌ఏఐఆర్‌డీ బోర్డు మెంబర్ ఘంటా సత్యనారాయణరెడ్డి, కేవీకే శాస్త్రవేత్తలు కిరణ్, నరేష్, ఆదర్శ్, మాధురి, సుగంధి పాల్గొన్నారు.

పీఏసీఎస్ ఇన్‌చార్జ్ చైర్మన్‌గా మధుసూదన్‌రెడ్డి

హుజూర్‌నగర్: హుజూర్‌నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఇన్‌చార్జ్ చైర్మన్‌గా వైస్ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా సహకార అధికారి పద్మ ఉత్తర్వుల మేరకు ఆయన పీఏసీఎస్‌లో డైరెక్టర్‌ల సమక్షంలో ఆయన ఇన్‌చార్జ్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో డైరెక్టర్లు జక్కుల నరేందర్, జక్కుల మల్లమ్మ, రాయల వెంకటేశ్వర్లు, ఇందిరాల లక్ష్మి, దేవరం మల్లీశ్వరి, గోసుల శ్రీను, దుగ్గి బ్రహ్మం, కటారు శ్రీనివాస్, పద్మ, మీసాల శ్యాంసుందర్, లచ్చిరాం నాయక్, పాల్గొన్నారు.

10న నూతన చైర్మన్ ఎన్నిక

పీఏసీఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్‌పై అవిశ్వాసం నెగ్గినందున అతనిని చైర్మన్ పదవి నుండి తొలగించినట్లు డీసీఓ పద్మ శనివారం తెలిపారు. ఈనెల 10న నూతన చైర్మన్ ఎన్నికకు షెడ్యూల్ విడుదల చేసినట్లు పేర్కొన్నారు.



మధుసూదన్‌రెడ్డిని సన్మానిస్తున్న డైరెక్టర్‌లు

అప్రమత్తంగా ఉండాలి

హుజూర్‌నగర్: పెంపుడు జంతువులకు వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం జూనోసిస్ డే సందర్భంగా హుజూర్‌నగర్‌లోని పశు వైద్యశాలలో పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఆయన మాట్లాడుతూ.. పెంపుడు జంతువులకు అనారోగ్యం కలిగిందని గుర్తిస్తే వెంటనే సమీపంలోని పశు వైద్యశాలకు తీసుకుని రావాలని తెలిపారు.



పెంపుడు కుక్కకు యాంటీ రేబిస్ టీకా వేస్తున్న పశు వైద్యులు

సక్రునాయక్‌కు పరామర్శ

మఠంపల్లి: మండలంలోని కాల్వపల్లితండా మాజీ సర్పంచ్ మాలోతుసుజాత భర్త, కాంగ్రెస్ మండల నాయకుడు సక్రునాయక్ ఇటీవల కిడ్నీ శస్త్ర చికిత్స చేయించుకున్నాడు. శనివారం డీసీసీ ఉపాధ్యక్షుడు బచ్చలకూరిబాబు, మాజీ జెట్పీటీసీ అరుణా సైదులు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. మాజీ వైస్ ఎంపీపీ సల్వాది సీతారామయ్య, పిచ్చిరెడ్డి, సీతమ్మ, ఎల్లారెడ్డి ఉన్నారు.

నర్సింహారావు మృతి సీపీఎంకు తీరని లోటు

హుజూర్‌నగర్‌రూరల్: సీపీఎం సీనియర్ నాయకుడు రావూరి నర్సింహారావు మృతి పార్టీకి తీరని లోటని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దుగ్గి బ్రహ్మం అన్నారు. శనివారం హుజూర్‌నగర్ మండల పరిధిలోని లింగగిరిలో నర్సింహారావు(80) అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన మృతదేహానికి మండల కార్యదర్శి పోషణబోయిన హుస్సేన్‌తో కలిసి దుగ్గి బ్రహ్మం నివాళులర్పించారు. వారి వెంట మట్టయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, వీరస్వామి, వెంకటచంద్ర, వెంకటరెడ్డి, నర్సింహాచారి, గోపరాజు, శ్రీనివాస్, గోపి తదితరులు ఉన్నారు.

పెద్దమ్మతల్లికి బోనాలు



బోనాలతో ఆలయానికి వస్తున్న మహిళలు

మునగాల: మండల కేంద్రం శివారులోని పెద్దమ్మతల్లి దేవాలయం వార్షికోత్సవం సందర్భంగా శనివారం స్థానిక ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

చిలుకూరు: చిలుకూరు జిల్లా పరిషత్ పాఠశాలలో పనిచేసి పదోన్నతి, బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు రామిరెడ్డి, దస్తగిరి, వెంకటేశ్వర్లు, సుధీర్‌రెడ్డి, ఖలీల్, షైనాష్, శైలజ, నిర్మల, పద్మావతిలను శనివారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం గుండు ఆదినారాయణ, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బదిలీపై వెళ్తున్న వారిని సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు

పదవీ కాలం ముగిసిన ప్రజాప్రతినిధులకు సన్మానం

నేరేడుచర్ల: పదవీ కాలం ముగియడంతో ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీడీఓ సోము సుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది, మండల స్థాయి అధికారులు సన్మానించారు. తాజా మాజీ ఎంపీపీ లకుమళ్ల జ్యోతిభిక్షం, జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, మండల విద్యాశాధికారి పానుగోతు చత్రునాయక్, ట్రాన్స్‌కో ఏఈ పందిరి శ్రీనివాస్, ఏఈ మధు, ఇన్‌చార్జ్ ఎంపీఓ వెంకట్‌రెడ్డి, ఏపీఓ శేఖర్, ఏపీఎం నాగేందర్, సిబ్బంది ప్రవీణ్, కోటి, పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

మాజీ జెడ్పీటీసీకి సన్మానం

మఠంపల్లి: పదవీ కాలం పూర్తిచేసుకున్న తాజా మాజీ జెడ్పీటీసీ బానోతు జగన్‌నాయక్, భారతి దంపతులను భీల్యానాయక్‌తండా, బాడవాతండాలకు చెందిన గిరిజన సంఘం నాయకులు శనివారం బాడవాతండాలోని వారి స్వగృహంలో సన్మానించారు. కార్యక్రమంలో మండల పీఏసీఎస్ వైస్ చైర్మన్ బాబునాయక్, కోటానాయక్, లక్ష్మణ్‌నాయక్, బాలునాయక్, నాగేందర్, గోవింద్ నాయక్, బాబు, రాములు పాల్గొన్నారు.



నేరేడుచర్ల: ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్న కార్యాలయ సిబ్బంది



మఠంపల్లి: జగన్‌నాయక్‌భారతి దంపతులను సన్మానిస్తున్న గిరిజన సంఘం నాయకులు